నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# హైదరాబాద్

శుక్రవారం 17 నవంబర్ 2023
FRIDAY, NOVEMBER 17, 2023 | HYDERABAD | పేజీలు PAGES : 16



కూకట్‌పల్లిలో గురువారం నిర్వహించిన రోడ్ షోలో ప్రసంగిస్తున్న బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్, చిత్రంలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు తదితరులు



కూకట్‌పల్లిలో జరిగిన మంత్రి కేటీఆర్ రోడ్ షోకు హాజరైన అశేష జనవాహిని

## కాంగ్రెస్ గతం..

అభివృద్ధే కులం..
సంక్షేమమే మతం

# బీఆర్ఎస్‌తోనే భవిష్యత్

### సీఎం కేసీఆర్ నాయకత్వమే రాష్ట్రానికి రక్ష

ఇక్కడి నివాసితులంతా తెలంగాణ బిడ్డలే

సెంటర్ స్ప్రెడ్‌లో..

కూకట్‌పల్లి, కుత్బుల్లాపూర్ రోడ్డు షోలో మంత్రి కేటీఆర్

**'రాష్ట్రంలో కులం పేరుతో కుంపట్లు..** మతం పేరుతో మంటలు.. ప్రాంతాల పేరుతో పంచాయితీలు పెట్టలేదు... అభివృద్ధే కులం..సంక్షేమమే మతంగా సీఎం కేసీఆర్ పని చేశారు' అని మంత్రి కేటీఆర్ అన్నారు. కూకట్‌పల్లి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గాల్లో గురువారం జరిగిన రోడ్ షోలో మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ నాయకత్వంలో హైదరాబాద్‌లో కరెంటు కష్టాలు లేవని.. తాగునీటి కష్టాలుతీరాయన్నారు. ప్రతిరోజూ తాగునీటిని ఇవ్వడమే లక్ష్యమని త్వరలోనే 24 గంటలు తాగునీటిని అందిస్తామని హామీనిచ్చారు. కాంగ్రెస్ గతమని.. బీఆర్ఎస్‌తోనే భవిష్యత్ అని పునరుద్ఘాటించారు. వివిధ ప్రాంతాల నుంచి బతుకుదెరువు కోసం హైదరాబాద్‌కొచ్చి జీవిస్తున్న వారంతా తెలంగాణ బిడ్డలేనని స్పష్టం చేశారు. అభివృద్ధి, సంక్షేమం కొనసాగాలంటే బీఆర్ఎస్ అభ్యర్థులు, స్థానిక ఎమ్మెల్యేలు మాధవరం కృష్ణారావు, కేపీ వివేకానంద్‌లను మరోసారి ఆశీర్వదించాలని కోరారు.

**- కేపీహెచ్‌బీ కాలనీ/కుత్బుల్లాపూర్, నవంబర్ 16**



కుత్బు ల్లాపూర్‌లో గురువారం జరిగిన రోడ్ షోలో మంత్రి కేటీఆర్, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్, ఎమ్మెల్సీ శంభీరాజులను గజమాలతో సత్కరిస్తూ...